## అధ్యాయము 16

# అరణ్యములో ఆహార లేమి

16వ అధ్యాయము ఇశ్రాయేలీయులు అరణ్యములో సణిగినప్పటి రెండవ సందర్భాన్ని గురించి మరియు రెండవసారి దేవుడు వారి అవసరాలను తీర్చుటను తెలుపుతుంది. మారా యొద్ద (15:22-25) నీళ్లు చేదుగా ఉండుటచేత వారు పిర్యాదు చేసారు; సీను అరణ్యములో (అధ్యా. 16), ఆహారలేమి కారణాన వారు పిర్యాదు చేసారు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడచిన ఒక నెల తరువాత, సీను అరణ్యము యొద్దకు వచ్చారు; సరిపడినంత ఆహారము లేక అక్కడ వారు సణుగుకొన్నారు (16:1, 2). ఐగుప్తులో వారి యొక్క వెనుకటి దినములను మరియు అచ్చట వారు బహుగా ఆహారము కలిగియుండుటను బహుగా జ్ఞాపకము చేసుకొన్నారు (16:3).

ఆయన ప్రజలకు "ఆకాశము నుండి ఆహారము" (16:4) దయచేసెదనని మోషేతో చెప్పుట ద్వారా దేవుడు వారి యొక్క ఫిర్యాదులకు ప్రతిస్పందించాడు. వారు ఈ ఆహారమును ప్రతి ఉదయము సమకూర్చుకొనవలెను, కేవలము ఒక దినముకు సరిపడినంత మాత్రమే (16:4), కానీ ఆరవ దినమున రెండు దినములకు సరిపడునంత సమకూర్చుకొనవలెను (16:5).

మోషే అహరోనులు ప్రజలను సమకూర్చి మరియు దేవుని యొక్క ప్రణాలికను వారికి వివరించిరి (16:6-8). అహరోను ప్రజలతో మాట్లాడుచుండగా, దేవుని యొక్క మహిమ మేఘములో కనిపించెను. ప్రజలకు ఆయన మాంసము మరియు ఆహారమును దయచేస్తున్నానని దేవుడు ప్రకటించెను (16:9-12).

మాంసము పూరేడులు రూపములో వచ్చి పాలెమును కప్పెను (16:13). ఎడవరోజు తప్పించి ప్రతీ ఉదయమూ ఆహారము ఉండెను. ప్రజలు దానిని "మన్నా" అని పిలిచేవారు, "అది ఏమిటి?" అను అర్థమిచ్చు ఒక పదము. మన్నా ఒక్కరోజు మాత్రమే తాజాగా ఉండేది, ఆరవ రోజు సేకరించినది మినహా, అది రెండు రోజులు నిల్వ ఉండేది (16:13-26). ఏడవ రోజు ఆహారమును సేకరించుటకు ఇశ్రాయేలీయులు నిషేదించబడ్డారు, విశ్రాంతిదినము, అది ఒక పరిశుద్ధ దినముగా ప్రకటించబడింది మరియు ఒక విశ్రాంతిదినము అయినది (16:22-30). దేవుడు ఆజ్ఞాపించిన విధముగా, మోషే మరియు అహరోనులు "సాక్ష్యపు మదసము ముందు" ఒక పాత్రలో మన్నా ఉంచెను (16:31-34). ఇశ్రాయేలీయులు అరణ్యములో ఉన్న నలబై సంవత్సరములు మన్నాను తిన్నారు (16:35, 36).

## ఇశ్రాయేలీయుల యొక్క సణుగులాట (16:1-3)

**[1]తరువాత ఇశ్రాయేలీయుల సమాజమంతయును ఏలీమునుండి ప్రయాణమైపోయి, వారు ఐగుప్తు దేశములో నుండి బయలుదేరిన రెండవనెల పదునైదవ దినమున ఏలీమునకును సీనాయికిని మధ్యనున్న సీను అరణ్యమునకు వచ్చిరి. [2]ఆ అరణ్యములో ఇశ్రాయేలీయుల సమాజ మంతయు మోషే అహరోనులమీద సణిగెను. [3]ఇశ్రాయేలీయులు - మేము మాంసము వండుకొను కుండలయొద్ద కూర్చుండి తృప్తిగా ఆహారము తినునప్పుడు యెహోవా చేతివలన ఏల చావక పోతిమి? ఈ సర్వసమాజమును ఆకలిచేత చంపుటకు ఈ అరణ్యములోనికి మమ్మును అక్కడనుండి తోడుకొని వచ్చితిరని వారితో ననగా.**

**వచనము 1. ఏలీము** విడచిన తరువాత, ఇశ్రాయేలీయులు **సీను అరణ్యము యొద్దకు వచ్చిరి.** ఈ ప్రాంతము యొక్క ఖశ్చితమైన స్థానము అనిశ్చితం.[1] హెబ్రీ పేర్లు ఒకేలా ఉన్నప్పటికీ, "సీను అరణ్యము" సీనాయి పర్వతము కాదు. **ఐగుప్తును** విడచిన తరువాత ఇశ్రాయేలీయులు **రెండవ నెల పదునైదవ దినమున** అక్కడకు చేరుకున్నారు. చివరి తెగులు మరియు పస్కా మొదటి నెల పదునాల్గవ రోజు సాయంత్రం జరిగింది అని ఊహిస్తే (12:2, 6, 12), వారు ఐగుప్తు నుండి బయలుదేరి ఒక నెల గడచింది. ఒకవేళ ఆ సమయంలో అధికశాతం ఏలీము నందు గడిపి ఉండవచ్చు, మరియు వారు సీను పర్వతము యొద్దకు రావటానికి ముందు ఇతర విరామాలు తీసుకొని ఉండవచ్చు (సంఖ్యా. 33:11-14 చూడండి).

**వచనము 2.** ఇశ్రాయేలీయులకు ఆహారలేమి కలిగినప్పుడు, **మోషే అహరోనుల మీద సణిగిరి.** వారు వారితోపాటూ తీసుకొచ్చిన ఆహార పదార్థాలు, పొడిగించబడిన ప్రయానమునకు సరిపోవు. వారితో పాటు జంతువులు ఉన్నాయి, కానీ వారు వారి పెంపకపు జంతువులను తినడానికి కోరుకలేనివారు. **సమాజమంతయు** సణుగుటలో పాల్గొన్నారు అని నొక్కిచెప్పడం జరిగింది; స్పష్టంగా, పిర్యాదు చేసినవారు వారి నాయకులు మాత్రమే కాదు, కానీ ప్రతీ ఒక్కరూ. మోషే, అహరోనులే వారి యొక్క ఆహారలేమికి బాధ్యులనుగా ఎంచుతున్నారు. ఆకలిని అర్థం చేసుకొనవచ్చు, కానీ ప్రజల యొక్క పిర్యాదులు ఆమోదయోగ్యమైన ప్రవర్తన యొక్క సరిహద్దులు దాటి వెళ్లాయి.

**వచనము 3. ఐగుప్తులోనే** ఉండిపోతే బాగుండేది, అక్కడే చనిపోయినా సరే అని ఇశ్రాయేలీయులు మరలా పేర్కొన్నారు (14:11, 12 చూడండి). వారి యొక్క వాదన, ఐగుప్తులో, అక్కడ ఎక్కువ ఆహారము ఉండేది: **మేము మాంసము వండుకొను కుండలయొద్ద కూర్చుండి . . . మేము తృప్తిగా ఆహారము తిన్నాము.** తరువాత ఒక సందర్భములో, ఇశ్రాయేలీయులలో కొందరు కలహగాండ్లు ఐగుప్తులో తినిన ఆహారాన్ని: చేపలు, కీరకాయలు, దోసకాయలు, కూరాకులు, ఉల్లిపాయలు, మరియు తెల్లగడ్డలు ఎన్నడూ అనుభవించలేదని కూడా ఫిర్యాదు చేసారు (సంఖ్యా. 11:5).

ప్రజల యొక్క **ఆకలి** స్పష్టంగా వారి బానిసత్వపు స్మృతిని అస్పష్టం చేసింది,

మరియు వారి యొక్క హృదయ కృతజ్ఞతను శూన్యపరిచింది. ఫలితంగా, వారిని **చంపుటకు** మోషే అహరోనులు వారిని **అరణ్యంలోనికి** తీసుకొనివెళ్లారని ఆరోపించారు. దేవుడు చేసిన అద్భుతాలు అన్నీ ఉన్నప్పటికీ, ఆయన వారి అవసరాలను తీరుస్తాడు అని నమ్మటలో ప్రజలు విఫలమయ్యారు.

## సహాయము చేసెదనని దేవుని యొక్క వాగ్దానము (16:4-8)

**[4]యెహోవా మోషేను చూచి - ఇదిగో నేను ఆకాశము నుండి మీకొరకు**
**ఆహారమును కురిపించెదను; వారు నా ధర్మశాస్త్రము ననుసరించి నడుతురో లేదో అని**
**నేను వారిని పరీక్షించునట్లు ఈ ప్రజలు వెళ్లి ఏనాటి బత్తెము ఆనాడే కూర్చుకొనవలెను.**
**[5]మరియు ఆరవ దినమున వారు తెచ్చుకొనినదానిని సిద్ధపరచుకొనవలెను. వారు**
**దినదినమున కూర్చుకొనుదానికంటె అది రెండంతలై యుండవలెననెను. [6]అప్పుడు**
**మోషే అహరోనులు ఇశ్రాయేలీయులందరితో - యెహోవా ఐగుప్తు దేశములోనుండి**
**మిమ్మును బయటికి రప్పించెనని సాయంకాలమందు మీకు తెలియబడును.**
**[7]యెహోవా మీద మీరు సణిగిన సణుగులను ఆయన వినుచున్నాడు; ఉదయమున**
**మీరు యెహోవా మహిమను చూచెదరు, మేము ఏపాటి వారము? మామీద సణుగనేల**
**అనిరి. [8]మరియు మోషే - మీరు తినుటకై సాయంకాలమున మాంసమును**
**ఉదయమున చాలినంత ఆహారమును యెహోవా మీకియ్యగాను, మీరు ఆయనమీద సణుగు మీ సణుగులను యెహోవాయే వినుచుండగాను, మేము ఏపాటివారము? మీ సణుగుట యెహోవా మీదనేగాని మామీద కాదనెను.**

**వచనములు 4, 5. యెహోవా** ప్రజల యొక్క ఫిర్యాదులను ఆలకించెను మరియు, వారికి చేయవలసిన విధముగా శిక్షించుటకు బదులు, ఆయన వారి అవసరాను తీర్చెను. మోషే మరియు అహరోనుల మీద వ్యతిరేకంగా ప్రజలు చేసిన ఫిర్యాదు యొక్క అసంబద్ధత గురించి Peter Enns వ్యాఖ్యానిస్తూ, "ఆశ్చర్యకరమైన విషయం, బహుశా, దేవుని యొక్క స్పందన. వారిని శిక్షించుటకు బదులు, ఆయన ఆకాశము నుండి ఆహారమును కురిపించాడు (వ. 4). పాత నిబంధనలో ఎవరికైనా దేవుని యొక్క కృపను గూర్చి నమ్మిక కావాలంటే, వారు దీనిని మాత్రమే చూడాలి!"[2]

ఆయన ఇశ్రాయేలీయుల మీద **ఆకాశము నుండి ఆహారమును కురిపించెదను** అని దేవుడు **మోషేతో** చెప్పెను. తమ కొరకు ఆహారమును **సేకరించుకొనే** బాధ్యత వారికి ఉంటుంది. ప్రతీ రోజూ వారు ఆ **రోజుకు** సరిపడినంత సమకూర్చుకొనవలెను, **ఆరవ రోజు** తప్పించి ఆరోజు వారు రెండు రోజులకు సరిపడినంత సమకూర్చుకొనవలెను ఎందుకంటే వారు విశ్రాంతిదినమున ఈ పని చేయకూడదు (16:22-26).

దేవుని యొక్క ఆహారము ఏర్పాటు ప్రజల కొరకు ఒక **పరీక్షగా** ఉంది, దానిలో ప్రజలు ఆయన **ధర్మశాస్త్రము ననుసరించి నడతురో లేదో** పరీక్షించుటకు. దేవుడు ప్రతీ రోజూ ఆహారము దయచేస్తాడని నమ్ముతారో, లేక వారు ఒక రోజుకు సరిపడినంత కంటే ఎక్కువ సమకూర్చుకుంటారో? ఏడవ రోజు చివరి వరకు నిల్వ ఉండే ఆహారము ఆయన దయచేస్తాడని నమ్ముతారా? దేవుని "నియమము" పాటించుటలో

విఫలమైనవారు యెహోవాయందు నమ్మకత్వాన్ని చూపించని వారు; వారు పరీక్షలో విఫలమైనారు (16:20, 27). "నియమము" అను పదమునకు ఉపయోగించిన హెబ్రీ పదము תּוֹרָה (*torah*), ధర్మశాస్త్రము. కాబట్టి, ఈ నియమాలు త్వరలో ఇశ్రాయేలీయులకు సీనాయి కొండమీద ఇవ్వబడే ధర్మశాస్త్రాన్ని గుర్తుచేస్తుంది.

**వచనములు 6-8. మోషే మరియు ఆహరోనులు** ప్రజలతో మాట్లాడారు మరియు **యెహోవా** వారియొక్క **సణుగులను** విన్నాడని వారితో చెప్పారు. **సాయంకాలమున,** ఆయన వారి మార్గమున పంపిన మాంసాన్ని స్వీకరించినప్పుడు, **ఐగుప్తు దేశములోనుండి** యెహోవా వారిని **బయటకు రప్పించెనని** తెలుసుకొందురు. **ఉదయమున**, వారు **దేవుని మహిమను చూచెదరు**. ఈ అంచనా దేవుడు వారికి ఇచ్చిన ఆహారాన్ని వారు పొందినప్పుడు నెరవేరుతుంది, లేదా ఒకవేళ "మేఘములో" (16:10) దేవుడు వారికి ప్రత్యక్ష్యమైనప్పుడు ఇది నెరవేరుతుంది. మోషే అహరోనుల యొక్క మాటలు ఒక చిన్న గద్దింపు మరియు హెచ్చరికను కలిగి ఉన్నాయి. ఐగుప్తులో నుండి వారిని బయటకు రప్పించిన దేవుడు వారి యొక్క సణుగులను విన్నాడని మరియు వారి యొక్క అసంతృప్తి మోషే అహరోనులకు మాత్రమే కాక, దేవునికి కూడా వ్యతిరేకంగా ఉంది అని ఇశ్రాయేలీయులు తెలుసుకొనేటట్లు వారు చేసారు (16:18).

## దేవుని మహిమ యొక్క ప్రత్యక్షత (16:9-12)

**9అంతట మోషే అహరోనుతో - యెహోవా సన్నిధికి సమీపించుడి; ఆయన మీ సణుగులను వినెనని నీవు ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో చెప్పుమనెను. 10అట్లు అహరోను ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో మాటలాడుచుండగా వారు అరణ్యమువైపు చూచిరి, అప్పుడు యెహోవా మహిమ ఆ మేఘములో వారికి కనబడెను. 11అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను - నేను ఇశ్రాయేలీయుల సణుగులను వింటిని 12నీవు - సాయంకాలమున మీరు మాంసము తిందురు, ఉదయమున ఆహారముచేత తృప్తిపొందుదురు, అప్పుడు మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందురని వారితో చెప్పుమనెను.**

**వచనములు 9, 10.** అదే సమావేశంలో లేదా తదుపరి సమావేశంలో ("సమావేశంలో"), **దేవునికి సమీపమవ్వాలని** ప్రజలకు తెలియజేయమని **మోషే అహరోనుకు** ఉపదేశించెను. వారు దేవునికి సమీపమైనప్పుడు, **దేవుని మహిమ మేఘములో వారికి కనబడెను**, మరియు దేవుడే మాట్లాడెను.

ఒక మేఘములో దేవుని యొక్క మహిమ ప్రత్యక్షత అనునది రెండు వెనుకటి మరియు ముందటిదిగా కనిపిస్తుంది. వెనుకటిది చూస్తే, ఇది దేవుడు ఒక మేఘములో ఇశ్రాయేలీయుల ముందు వెళ్లిన వాస్తవాన్ని గుర్తుచేస్తుంది (13:21, 22; 14:19). ముందుకు చూస్తే, ఇది సీనాయి పర్వతము మీద ఒక "సాంద్ర మేఘములో" దేవుని యొక్క రూపాన్ని రెండింటినీ ఊహించింది (19:16; 20:21) మరియు ఒక మేఘములో పూర్తయిన మందసములో ఆయన యొక్క సానిద్యము (40:34-38).

నిర్గమ. 16లో ప్రజలకు దేవుని యొక్క ప్రత్యక్షత ఒకవేళ దేవుని యొక్క వాక్యాన్ని అనుసరించుట యొక్క ప్రాముఖ్యత గూర్చి ప్రభావితం చేసిఉండవచ్చు. వారి గూర్చి ఫిర్యాదుచేసిన ప్రజల సమక్షంలో మోషే యొక్క మరియు అహరోను యొక్క అధికారమును కూడా దృవీకరిస్తుంది.[4]

**వచనము 11. యెహోవా మోషేతో మాట్లాడినప్పటికీ**, ఈ సందర్భములో అర్థం చేసుకోవటానికి పాఠ్యమే మంచి అర్థమైతే, "దేవుని యొక్క మహిమ ప్రత్యక్షమైనప్పుడు," మోషేతో దేవుని యొక్క మాటలు మొత్తం సమాజము వినవచ్చు. ఈ వ్యాఖ్యానము క్రింది సంఘటనల యొక్క అనుక్రమములను తెలుపుతుంది: (1) ప్రజల సణుగులు (16:2, 3). (2) మన్నాను గూర్చి నిబంధనలను తెలుపుతూ, దేవుడు మోషేతో మాట్లాడాడు (16:4, 5). (3) మోషే ఆహారోనులు సమాజమును సమకూర్చి మరియు వారితో మాట్లాడారు (16:6-8). (4) సమాజమంతయు కూడిన తరువాత, లేదా ఒక తదుపరి సమావేశములో, ప్రజలు "యెహోవాకు సమీపమవ్వాలని" మోషే అహరోనుతో చెప్పెను (16:9). (5) ఈ సమయంలో, యెహోవా ఒక మేఘములో ప్రజలకు ప్రత్యక్షమయ్యెను (16:10). (6) ప్రజల యొక్క వినికిడిలో, ప్రజల ప్రయోజనము కొరకు దేవుడు మోషేతో మాట్లాడెను (16:11, 12).

**వచనము 12.** మోషేకు దేవుని యొక్క సందేశము - మరియు, మోషే ద్వారా, ప్రజలకు - అనునది ఇశ్రాయేలు ప్రజలకు ఆహారము (మాంసము మరియు ఆహారము) గూర్చి దేవుని యొక్క అనుగ్రహము నేరవేర్చునది కూడా తెగుళ్లు నెరవేర్చు ఉద్దేశమే: ప్రజలు [వారి] **దేవుడైన యెహోవా** ఆయనే అని **తెలుసుకొందురు.** మరలా, ఈ మాటలలో ఒక ఊహాజనితమైన హెచ్చరికలు ఉండవచ్చు. ప్రజలకు ఇప్పటికే దేవుని గూర్చి "తెలుసుకొని" ఉండాలి; యెహోవా తన ప్రజలకు నిరంతరము దయచేయువాడు మరియు వారి యొక్క ఫిర్యాదులు వారి అవిశ్వాసమును చూపుచున్నవి అని వారు గ్రహించి యుండాలి.

## పూరేడులు మరియు మన్నా (16:13-21)

**13కాగా సాయంకాలమున పూరేడులు వచ్చి వారి పాళెమును కప్పెను, ఉదయమున మంచు వారి పాళెముచుట్టు పడియుండెను. 14పడిన ఆ మంచు ఇగిరిపోయిన తరువాత నూగుమంచువలె సన్నని కణములు అరణ్యపు భూమిమీద కనబడెను. 15ఇశ్రాయేలీయులు దాని చూచినప్పుడు అది ఏమైనది తెలియక - ఇదేమి అని ఒకరితో ఒకరు చెప్పుకొనిరి. 16మోషే - ఇది తినుటకు యెహోవా మీకిచ్చిన ఆహారము. యెహోవా ఆజ్ఞాపించిన దేమనగా - ప్రతివాడును తనవారి భోజనమునకు, ప్రతివాడు తన కుటుంబములోని తలకు ఒక్కొక్క ఓమెరుచొప్పున దాని కూర్చుకొనవలెను, ఒక్కొక్కడు తన గుడారములో నున్నవారికొరకు కూర్చుకొనవలెననెను. 17ఇశ్రాయేలీయులు అట్లు చేయగా కొందరు హెచ్చుగాను కొందరు తక్కువగాను కూర్చు కొనిరి. 18వారు ఓమెరుతో కొలిచినప్పుడు హెచ్చుగా కూర్చు**

**కొనినవానికి ఎక్కువగా మిగులలేదు తక్కువగా కూర్చుకొనినవానికి తక్కువకాలేదు. వారు తమ తమ యింటివారి భోజనమునకు సరిగా కూర్చుకొనియుండిరి. [19]మరియు మోషే - దీనిలో ఏమియు ఉదయమువరకు ఎవరును మిగుల్చు కొనకూడదని వారితో చెప్పెను. [20]అయితే వారు మోషేమాట వినక కొందరు ఉదయము వరకు దానిలో కొంచెము మిగుల్చుకొనగా అది పురుగుపట్టి కంపుకొట్టెను. మోషే వారిమీద కోపపడగా [21]వారు అనుదినము ఉదయమున ఒక్కొక్కడు తన యింటివారి భోజనమునకు తగినట్టుగా కూర్చుకొనిరి. ఎండ వేడిమికి అది కరిగెను.**

**వచనములు 13, 14.** సాయంకాలమున మాంసముతో మరియు ఉదయకాలమున ఆహారమును దయచేయుట ద్వారా వారి అవసరాలను తీరుస్తానని ఇశ్రాయేలీయులకు దేవుడు చెప్పిన తరువాత, **పూరేడులు** పంపి తన వాగ్దానాన్ని నెరవేర్చడం ప్రారంబించాడు. పూరేడులు కథలో చాలా చిన్న భాగము. కథనము వాటిని గురించి ఒక వచనములో సగభాగము మాత్రమే వాటిని గూర్చి తెలుపుటకు ఉపయోగించబడెను, మిగతా అధ్యాయము (ఇరువై మూడు వచనములు) మొత్తము "మన్నా" (16:31) అని పిలువబడిన ఆహారమును గూర్చి వివరములు తెలుపుటకు ఉపయోగించబడెను. పూరేడుల యొక్క ఏర్పాటు మన్నాకు విభిన్నంగా ఉంది. స్పష్టంగా, అరణ్య ప్రయాణం అంతా ఇశ్రాయేలీయులకు పూరేడులు ఇవ్వబడలేదు,[5] కానీ ఇశ్రాయేలీయులు కనాను పొలిమేర చేరుకొనే వరకూ మన్నా క్రమంగా కనిపించింది (16:35).

వ్యాఖ్యాతలు కొన్ని సార్లు ఇశ్రాయేలీయుల యొక్క పూరేడుల పండుగ గూర్చి ఒక సహజమైన వివరణను సూచించారు. సీనాయి ద్వీపకల్పంపై సంవత్సరములో ఈ సమయంలో పెద్ద సంఖ్యలో వలస వచ్చాయి మరియు అవి పట్టుకొనుటకు సులభంగా ఉన్నాయి.[6] అయితే, ఈ సంఘటన సహజ అంశంగా ఉన్నప్పటికీ, ఇశ్రాయేలీయుల యొక్క సమూహానికి తినడానికి అవసరమైన పూరేడుల సంఖ్య మరియు సంఘటన యొక్క ప్రాముఖ్యమైన సమయం తన ప్రజల కొరకు పూరేడులను అందించడానికి దేవుడు బాధ్యుడని స్పష్టమగుచున్నది.

పూరేడులను ప్రస్తావించిన తరువాత, లేఖనము ఆహారమును గూర్చి తెలుపుతుంది. **ఆ భూమియందంతట నూగుమంచువలె సన్నని కణములుగా ఆ** ఆహారము వర్ణించబడినది ఆ మంచు తరువాత **ఆవిరి అయిపోయి, బాగా మంచుపట్టిన ఒక పేడుగా మారెను.** తరువాత దానిని "తెల్లని కొతిమెరగింజ వలె, మరియు దాని రుచి తేనెతో కలిపిన అపూపముగా వివరించబడెను" (16:31). ఈ పదార్థము వండుకొనవలసినది (16:23). సంఖ్యా. 11:7, 8 ఈ సమాచారమును కలుపుతుంది:

> ఆ మన్నా కొతిమెరగింజవలె ఉండెను. చూపునకు అది బోళమువలె ఉండెను. జనులు తిరుగుచు దానిని కూర్చుకొని తిరుగట విసిరి లేక రోట దంచి పెనము మీద కాల్చి రొట్టెలు చేసిరి; దాని రుచి నూనెతో కాల్చిన రొట్టెవలె ఉండెను.

అది కూర్చుకొని తినకుండా లేదా ఆ దినము ఉపయోగించకపోతే, "అది పురుగుపట్టి కంపుకొట్టును" (16:20). కీర్త. 78:24, 25లో, అది "ఆకాశ ధాన్యముగా" మరియు

“దేవదూతల ఆహారముగా” చెప్పబడెను. కీర్త. 105:40లో అది “ఆకాశలో నుండి వచ్చిన ఆహారాముగా” పిలువబడెను (నెహెమ్య 9:15 చూడండి).

**వచనము 15.** ఇశ్రాయేలీయులు కచ్చితముగా ఇంతకు ముందెప్పుడూ చూడని ఆహారమైయుండవచ్చు: వారు **దానిని చూచినప్పుడు**, **ఇదేమి**? (מָן הוּא, *man hu’*) అని ఒకరితో ఒకరు చెప్పుకొనిరి. కాబట్టి, దానికి మన్నా (מָן, *man*), అనగా “[ఇది] ఏమిటి?” (అని పేరు పెట్టిరి ఆంగ్లములోని అక్షరకూర్పు గ్రీకు పదమైన μάννα [*manna*] యొక్క లిప్యాంతరీకరణము.) “దీని పేరేమిగా” ఆ పదమును R. Alan Cole వివరించెను.[8] ఇది తినుటకు **యెహోవా మీకిచ్చిన ఆహారమని** మోషే జనులతో చెప్పెను.

మన్నా కొరకు పండితులు సాధారణ వివరణను వెతికిరి, ఈత చెట్టు మీద కనపడి పురుగు ద్వార ఉత్పత్తి చేయబడిన ఒక పదార్థము లేదా సినాయి ప్రాంతములో రాతి మీద పెరిగే ఒక రకమైన పాకుడు లేదా చర్మవ్యాధి.[9] ఏదేమైనా, సాధారణముగా ఏర్పడిన పదార్థమునకు దేవుడు తన ప్రజల కొరకు దయచేసిన, బైబిలు చెప్పే మన్నాతో చేయుటకు ఏమైనా ఉన్నదా. క్రిందివాటిని గమనించండి: (1) ఇశ్రాయేలీయులు తినుటకు ఉత్పత్తిచేయబడిన మొత్తము, (2) అది ఉత్పత్తి చేయబడిన అనుగుణత (వారములో ఆరు దినములు సంవత్సరమునకు యాభై రెండు వారములు, నలభై సంవత్సరములు), (3) విశ్రాంతి దినము తప్పించి ప్రతిదినము వారికీ అందుబాటులో ఉండేది అను సత్యము, మరియు (4) ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో ప్రవేశించినప్పుడు అది ఆగిపోయెను అను సత్యము. మన్నా ఉత్పత్తి అనునది అచ్చముగా సాధారణమైనది అనుదాని కన్నా స్పష్టముగా ఒక అసాధారణమైన అద్భుతము.[10]

**వచనము 16.** మన్నాను వివరించుటకు అదనముగా, కూర్చుకొనుట మరియు ఉపయోగించుటకు సంబంధమైన మూడు నియమములు ఈ భాగము తెలియజేస్తుంది. మొదటి నియమము ఎంత కూర్చుకొనవలెను అనుదానికి సంబంధించినది. ఒక రోజుకు కావలసినంత **కూర్చుకొన**మని ప్రజలు చెప్పబడిరి - ఒక వ్యక్తికి ఒక ఓమెరు, $1\frac{2}{3}$ లీటర్లు, లేదా రెండు పావులుతో సమానము.[11]

**వచనములు 17, 18.** కొందరు కావలసిన దానికన్నా హెచ్చుగా కూర్చుకొనిరి మరియు కొందరు తక్కువగా కూర్చుకొన్నప్పటికి, ఇశ్రాయేలీయులు విధేయులైరి. ఇది “అవిధేయతవలన కాదు కానీ వారికీ కలిగినది, అక్కరకు, వారు కూర్చుకొనినది ఎంచుటకు.”[12] అయినప్పటికీ, ఫలితముగా అందరికీ కచ్చితముగా సరిపోయినది. దేవునిచేత ఇవ్వబడిన మన్నా యొక్క మొత్తము ఆ స్థలములో ఉన్న ప్రజల సంఖ్యకు కచ్చితముగా సరిపోయిన మొత్తమని లేఖనము వక్కాణిస్తుంది. “ఓమెరుతో దానిని కొలిచినప్పుడు ఒక్కొక్క వ్యక్తికి కచ్చితముగా సరిపోయినంత ఉన్నది అనునది ఒక అద్భుతము”[13] అని W. H. Gispen చెప్పెను.

**వచనములు 19, 20.** రెండవది వారు ఏ విధముగా మన్నాను తినవలెను అనుదానికి సంబంధించినది. ఒక రోజులో ఉదయము కూర్చుకున్నదంతా, మరుసటి రోజు **ఉదయమునకు** ముందే తినవలెను. **కొంతమంది** ప్రజలు ఈ నియమమును

అనుసరించలేదు, ఒకవేళ మరుసటి రోజు మన్నా లేకపోతే అని ఉద్దేశించి కొంత పక్కన పెట్టి మరియు దానిని ఉంచుకొనిరి. ఇది సంభవించినప్పుడు, మన్నా పాడైపోయినది, దేవుని ఉపదేశమును అనుసరించని వారి మీద **మోషే కోపపడెను.**

**వచనము 21.** మూడవది మన్నాను ప్రతిదినము సేకరించుటకు సంబంధించినది. ప్రతి **ఉదయము** ప్రజలు మన్నాను సేకరించిరి. సూర్యుడు వేడిని ఇచ్చుటకు ముందు గానీ ప్రజలు మన్నాను సేకరించుటలో విఫలమైతే, అది కరిగిపోయేది. అందువలన, సోమరియై మరియు మన్నా సేకరించుటకు ఉదయమునే లేచుటకు సమస్యగా అనుకొన్నప్పుడు, వారు పస్తు ఉండవలసినదే (సామెతలు 6:9-11 చూడండి).

స్పష్టముగా, మన్నాను ఇచ్చుటలో, మరియు ఈ నియమములను ఇచ్చుటలో ఇశ్రాయేలీయుల అవసరాలను తీర్చటమే కాకుండా తన ప్రజలకు అనేక పాఠములను నేర్పించవలెనని దేవుడు ఉద్దేశించెను. (1) దేవునిని ఆశ్రయించుట మరియు దేవుని నమ్ముట (ద్వితీ. 8:3 చూడండి), (2) దేశము యొక్క మంచి కొరకు మరియు ప్రతి వ్యక్తి మంచి కొరకు ఆయనకు విధేయులగుట, మరియు (3) చురుకైన, మరియు ప్రతిదిన పనిని కొనియాడుట అనునవి వారు నేర్చుకొన అవసరమైయున్నది.

## విశ్రాంతిదినము విశ్రాంతి తీసుకొనుట (16:22-30)

**22ఆరవ దినమున వారు ఒక్కొక్కనికి రెండేసి ఓమెరులచొప్పున రెండంతలు ఆహారము కూర్చు కొనినప్పుడు సమాజముయొక్క అధికారులందరు వచ్చి అది మోషేకు తెలిపిరి. 23అందుకు అతడు - యెహోవా చెప్పినమాట యిది; రేపు విశ్రాంతిదినము, అది యెహోవాకు పరిశుద్ధమైన విశ్రాంతిదినము, మీరు కాల్చుకొన వలసినది కాల్చుకొనుడి, మీరు వండుకొనవలసినది వండుకొనిడి, ఉదయము వరకు మిగిలినదంతాయు మీకొరకు ఉంచుకొనుడని వారితో చెప్పెను. 24మోషే ఆజ్ఞాపించినట్లు వారు ఉదయము వరకు దానిని ఉంచుకొనిరి, అది కంపుకొట్టలేదు, దానికి పురుగు పట్టలేదు. 25మోషే-నేడు దాని తినుడి, నేటి దినము యెహోవాకు విశ్రాంతిదినము, నేడు అది బయట దొరకదు. 26ఆరు దినములు దాని కూర్చుకొనవలెను, విశ్రాంతి దినమున అనగా ఏడవ దినమున అది దొరకదనెను. 27అట్లు జరిగెను; ప్రజలలో కొందరు ఏడవ దినమున దాని కూర్చుకొన వెళ్లగా వారికేమియు దొరకక పోయెను. 28అందుకు యెహోవా మోషేతో ఇట్లనెను - మీరు ఎన్నాళ్లవరకు నా ఆజ్ఞలను నా ధర్మశాస్త్రమును అనుసరించి నడువనొల్లరు? 29చూడుడి నిశ్చయముగా యెహోవా ఈ విశ్రాంతిదినమును ఆచరించుటకు సెలవిచ్చెను గనుక ఆరవ దినమున రెండు దినముల ఆహారము మీ కనుగ్రహించుచున్నాడు. ప్రతివాడును తన తన చోట నిలిచి యుండవలెను. ఏడవ దినమున ఎవడును తన చోటనుండి బయలు వెళ్లకూడదనెను. 30కాబట్టి యేడవ దినమున ప్రజలు విశ్రమించిరి.**

**వచనము 22a.** మన్నాను గూర్చిన మరొక నియమం ఇతర నియమాలను నీడవలె వెనుక కలిగి ఉంది: విశ్రాంతిదినము యొక్క నియమం. **ఆరవ దినమున** [ప్రజలు] **వారు ఒక్కొక్కరికీ రెండేసి ఓమెరుల చొప్పున రెండంతలు ఆహారము**

**కూర్చుకొనిరి.** ఆ ఒక్క దినము మాత్రమే, ఆ రోజుకు దయచేయబడిన మన్నాను తినుటయేగాక తరువాతి దినము కొరకు ఉంచుకున్నారు. ఆరవ దినమున సమకూర్చుకొని రాత్రంతయు ఉంచినప్పుడు మన్నా పాడవకుండా నివారించడానికి యెహోవా ఈ ఏర్పాట్లను చేసాడు.[14] అంతేకాక, విశ్రాంతిదినము యొక్క నియమాలను ఎవ్వరూ అతిక్రమించేందుకు పురికొల్పబడకుండా, ఏడవ రోజున ఆయన మన్నా దయచేయలేదు.

**వచనములు 22b, 23. సమాజము యొక్క అధికారులందరూ మోషే యొద్దకు వచ్చి** మరియు ప్రజలు రెండంతలు ఎక్కువ ఆహారాన్ని ముందు చేసిన దానికంటే ఎక్కువ సేకరించుకొనుచున్నారు అని నివేదించారు. ప్రజలు ఒక ఓమెరు యొక్క పరిమితిని మించుతున్నారని ఈ మనుష్యులు అప్రమత్తమయ్యారు. ప్రతిస్పందనగా, ఆరవ రోజున రెట్టింపు సేకరించుట దేవుని చిత్తమేనని మోషే వారికి హామీ ఇచ్చాడు.[15]

ఇక్కడ విశ్రాంతిదినము మొదటిసారి లేఖనములో ప్రస్తావించబడింది, దీని యొక్క సూచన 5వ వచనములో కనబడినప్పటికినీ. **ఒక విశ్రాంతి దినము, అది యెహోవాకు పరిశుద్ధమైన విశ్రాంతి దినముగా** పిలువబడింది. "యెహోవాకు విశ్రాంతి దినము" (16:25), మరియు "ఏడవ దినము, విశ్రాంతిదినము" (16:26). "విశ్రాంతిదినము" (שַׁבָּת, *shabbath*) అను పదము שָׁבַת (*shabath*) అను క్రియకు సంబంధించినది, "విరమించు" లేదా "విశ్రాంతి" అని దీని అర్ధము; విశ్రాంతిదినము ఇశ్రాయేలీయులకు విశ్రాంతి దినముగా మారింది. ఏడవ దినము యొక్క సిద్ధపాటులో, ఇశ్రాయేలీయులు ఆరవ రోజున ఆహారాన్ని **కాల్చుకొనుటకు** లేదా **వండుకొని** మరియు రాత్రంతయు దానిని ఉంచుకొనవలెనని ఆజ్ఞాపించబడిరి.

కొంతమంది విశ్రాంతి దినము నిరంతర శాసనం అని నమ్ముతారు, ఆది కాండము మొదలుకొని ప్రస్తుతకాలము వరకు. దాని యొక్క నమూనా సృష్టి మీద ఆధారపడి ఉన్నప్పటికీ (20:11; ఆది. 2:3), పాత నిబంధనలో ఈ నిర్గమ. 16వ అధ్యాయమునకు ముందు ఎవరైనా విశ్రాంతి దినము ఆచరించిన ఉదాహరణ లేదు. ఈ అధ్యాయములో, దీని ఆచరణ నిర్గమ. 20:8-11 లోని పది ఆజ్ఞలలో భాగమైన విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞకు సూచనగా ఉంది, నిర్గమ. 15:25b, 26లో నిబంధన యొక్క ప్రారంభ ప్రకటన నిర్గమ. 19లో ఇచ్చిన నిబంధనకు పూర్వగామిగా ఉంది. ఇది కాకుండా, ఇశ్రాయేలీయులు ఐగుప్తు బానిసత్వం నుండి తమ విమోచనను గుర్తు చేసుకొనేందుకు సహాయపడుటకు విశ్రాంతి దినము ఆచరణ స్థాపించబడింది (ద్వితీ. 5:15).

**వచనము 24.** ప్రజలు విశ్రాంతి దినము ముందు రోజున ఆహారము సిద్ధం చేసుకొనుట, రాత్రంతయు దానిని ఉంచుకొనుట ద్వారా **మోషేకు** విధేయులయ్యారు. **ఉదయము వరకూ దానిని ఉంచుకొనిరి**, మరియు చెడు ప్రభావములు ఏమీలేవు: **అది కంపుకొట్టలేదు, పురుగు పట్టలేదు.** మునుపు, మోషే ఆజ్ఞను ఉల్లంఘించి ఇశ్రాయేలీయులు దానిని రాత్రి అంతయు బద్రపరచినప్పుడు ఆహారము పాడైనది (16:20). ఏదేమైనా, తన సూచనల ప్రకారంము, విశ్రాంతి దినమున ఇది జరిగేలా అనుమతించలేదు (16:5).

**వచనములు 25, 26. మోషే** రాత్రియందు దాచుకొనిన దానిని తినమని ఇశ్రాయేలీయులతో చెప్పెను. ఆ దినము **యెహోవాకు ఒక విశ్రాంతి దినము** గనుక, ఆ దినమందు అది [మన్నా ఏమీ] **బయట దొరకలేదు.** దేవుడు వారిని విశ్రాంతి తీసుకొనమని ఆజ్ఞాపించిన ఆ దినమున ఈ అద్భుతమైన ఆహారము దేవుడు సరఫరా చేయుటలేదు. దానిని సమకూర్చుకొనుటకు వారికి **ఆరు దినములు** ఉన్నాయి, కానీ **ఏడవ దినమున** అక్కడ ఏమీ ఉండదు.

**వచనము 27.** ఉదయము వరకూ మన్నాను వదిలి పెట్టుట అను నియమముకు వ్యతిరేకముగా (16:19, 20), **ప్రజలలో కొందరు** దాని సమకుర్పు విషయంలో విశ్రాంతిదినము నియమాలను ఉల్లంఘించారు. దురాశతో లేదా యెహోవా మీద నమ్మకము లేకపోవడం ద్వారానో, మోషే మాట వినడానికి ఈ ప్రజలకు ఇష్టము లేదు. స్పష్టంగా, ఇశ్రాయేలీయులలో కొందరు యెహోవా పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదు (16:4, 5). వారు మన్నాను **కూర్చుకొనుటకు వెళ్లినప్పుడు** వారు ఆశ్చర్యపోయారు అనుటలో సందేహము లేదు, వారికి ఏమియు దొరకకపోయెను.

**వచనము 28.** వారి అవిధేయతకు ప్రతిస్పందనగా, **యెహోవా మోషేతో ఇట్లనెను మీరు ఎన్నాళ్లవరకూ నా ఆజ్ఞను మరియు నా ధర్మశాస్త్రమును అనుసరించి నడువనొల్లరు?** ఇశ్రాయేలు నాయకుడైన మోషేకు దేవుడు ఈ ప్రశ్న వేసాడు. అయితే, "నీవు" అని అనువదింపబడిన హెబ్రీలో చివరి క్రియా పదము బహువచనం అని గమనించడం ముఖ్యం. ఈ కారణముగా, కొన్ని అనువాదములలో "ప్రజలైన మీరు" (CEV; NCV) లేదా "ఈ ప్రజలు" అని ఉంది (NLT).

**వచనములు 29, 30.** యెహోవా స్పష్టంగా అసంతృప్తికి చెందాడు, కానీ ఈ సందర్భంలో ఆయన తప్పుచేసిన వారిని శిక్షించుటకు పూనుకోలేదు. బదులుగా, తన ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘించిన ప్రజలను గట్టిగా గద్దించాడు మరియు **ఏడవ దినంమున ఎవడును తన చోటు నుండి బయలు వెళ్లకూడదు** అని చెప్పుట ద్వారా దానిని పొడిగించెను. మరొక మాటలో, వారు మన్నాను వెదకుటకు శిబిరాన్ని విడిచిపెట్టకూడదు. ప్రతీ కుటుంబము "ఇంట్లో" ఉండాలని ఆయన సూచించాడు - వారి సొంత గుడార సమీపంలో. విశ్రాంతి దినమున ప్రజలు పని చేయనవసరం లేదని ఈ ఆజ్ఞలో ప్రస్తావించబడింది. వాస్తవానికి, అలా, ఇశ్రాయేలీయులు యెహోవా యొక్క ధర్మశాస్త్రాన్ని అర్థం చేసుకొన్నారు, కాబట్టి **ఏడవ దినమున ప్రజలు విశ్రమించిరి.**

మన్నాకు సంబంధించిన నియమాలలో అంతర్గతంగా ఉన్నది, ఒక నెల తరువాత ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన పది ఆజ్ఞలలో బహిర్గతమైనది.[16] "విశ్రాంతి దినము పరిశుద్ధముగా ఆచరించుట జ్ఞాపకముంచుకొనుము" (20:8) అని దేవుడు ప్రజలకు ఆజ్ఞాపించెను. ఆయన పరిశుద్ధ దినమును ఎలా చెయ్యాలో, లేదా ఇతర దినములతో దీనిని ఎలా వేరు చెయ్యాలో ప్రత్యేకంగా తెలియపరిచాడు: ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము దానిలో నీవు ఏ పనియు చేయకూడదు (20:10).

## బద్రపరచిన మన్నా (16:31-36)

**[31]ఇశ్రాయేలీయులు దానికి మన్నా అను పేరు పెట్టిరి. అది తెల్లని కొతి మెరగింజవలె నుండెను. దాని రుచి తేనెతో కలిపిన అపూపములవలె నుండెను. [32]మరియు మోషే ఇట్లనెను - యెహోవా ఆజ్ఞాపించినదేమనగా - నేను ఐగుప్తుదేశము నుండి మిమ్మును బయటికి రప్పించినప్పుడు అరణ్యములో తినుటకు నేను మీకిచ్చిన ఆహారమును మీ వంశస్థులు చూచునట్లు, వారు తమయొద్ద ఉంచుకొనుటకు దానితో ఒక ఓమెరు పట్టు పాత్రను నింపుడనెను. [33]కాబట్టి మోషే అహరోనుతో నీవు ఒక గిన్నెను తీసికొని, దానిలో ఒక ఓమెరు మన్నాను పోసి, మీ వంశస్థులు తమ యొద్ద ఉంచుకొనుటకు యెహోవా సన్నిధిలో దాని ఉంచుమనెను. [34]యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఉంచబడుటకు సాక్ష్యపు మందసము ఎదుట అహరోను దాని పెట్టెను. [35]ఇశ్రాయేలీయులు నివసింపవలసిన దేశమునకు తాము వచ్చు నలుబది యేండ్లు మన్నానే తినుచుండిరి; వారు కనానుదేశపు పొలిమేరలు చేరువరకు మన్నాను తినిరి. [36]ఓమెరు అనగా ఏపాలో దశమ భాగము.**

**వచనము 31.** ఇశ్రాయేలీయులు ఈ ఆకాశము నుండి యిచ్చిన ఆహారమును **మన్నా** అని పిలిచారు అని లేఖనము పాఠకులకు తెలుపుతుంది (16:15 యొక్క వివరణను చూడండి). ఇది ఒక వర్ణనను కూడా ఇస్తుంది: **అది తెల్లని కొతి మొరగింజవలె నుండెను. దాని రుచి తేనెతో కలిపినా అపూపమువలెనుండెను** (16:13b, 14 యొక్క వివరణను చూడండి). "కొతిమేరగింజ" వార్షిక మూలికగా చెప్పవచ్చు అది ఆహ్లాదకరమైన వాసన కొరకు, మరియు దాని విత్తనాలు మసాలాగా ఉపయోగపడేవి.

**వచనము 32.** ఈ దశ నుండి, లేఖనము గతములో వివరించిన దానికంటే తరువాత జరిగిన సంఘటనల గురించి మాట్లాడుతుంది. ఇది మందసము పూర్తయిన తరువాత **యెహోవా మోషేతో** చెప్పిన దానిని వివరిస్తుంది, ఒక సంవత్సరము తరువాత. **అరణ్యంలో** తమ సంవత్సరాలలో ఇశ్రాయేలీయుల కొరకు ఆయన అద్భుతముగా ఎలా ఆహారాన్ని దయచేసాడో అను దానిని భవిష్యత్తు **తరాలు** గుర్తించుకొనేందుకు దేవుడు తన సేవకునితో **ఓమెరు** మన్నాను దాచి యుంచమని ఆదేశించాడు.

**వచనములు 33, 34. యెహోవా సన్నిదిని ఉంచుటకు గిన్నెలో** మన్నాను తీసుకొనమని మోషే అహరోనుతో చెప్పెను. ఆ తర్వాత **సాక్ష్యపు మందసము** యెదుట దానిని పెట్టెను. "సాక్ష్యము" ధర్మశాస్త్ర పలకలకు సూచన (31:18; 32:15; 34:29) అవి మందసము లోపలి భాగములో "నిబంధనా మందసము"లో ఉంచబడెను. రాతి పలకలు దానిలో ఉండుట వలన (25:16) మందసము "సాక్ష్యపు మందసము" అని కూడా పిలువబడెను (25:22; 26:33). మందసము నిర్మించిన తరువాత మన్నా ఉన్న గిన్నెను దానిలో పెట్టెను. ఆ గిన్నె బంగారముతో చేయబడెను అని హెబ్రీ. 9:4 నిర్దేశిస్తుంది, మరియు నిబంధనా పలకలతో పాటూ అది మందసము లోపల

ఉంచబడెను మరియు అహరోను చిగురించిన కర్ర.

**వచనము 35.** కథనము కాలానుగుణంగా దాటిపోయి, తరువాత **నలభై సంవత్సరాలలో మన్నా** విషయంలో ఏమి జరిగిందో తెలియజేస్తుంది. **ఇశ్రాయేలీయుల సంతతి** అరణ్యములో నలువది యేండ్లు ఈ ఆహారమునే తిన్నారు, **వారు కనాను పొలిమేరలు చేరువరకు.** ఈ వివరాలన్నీ తరువాతి కాలంలో నుండి ఈ సంఘటనలను చూసి ఉండవచ్చు అని సూచిస్తున్నాయి. అయితే, ఈ వచనము మన్నా యొక్క ముగింపును గూర్చి మాట్లాడుట లేదు గనుక, ఇప్పటికీ ఈ వాక్యభాగము మోషే చేత వ్రాయబడి ఉండవచ్చు.[17] నిజానికి ఇశ్రాయేలీయులు కనానులో ప్రవేశించినంత వరకు ఆ మన్నా ఆగిపోలేదు (యెహో. 5:12).

ఈ వచనము పద్య రూపములో వ్రాయబడింది, దాని వరుసలు ABAB శైలిలో రూపొందాయి:

A1: "ఇశ్రాయేలీయుల సంతతి నలభై యేండ్లు మన్నాను తిన్నారు,"
B1: "వారు నివాసస్థలమునకు వచ్చు చేరుకొనే వరకూ;"
A2: "వారు మన్నాను తినిరి"
B2: "వారు కనానుదేశపు పొలిమేరలు చేరుకొనే వరకూ."

**వచనము 36. ఓమెరు అనగా ఏపాలో దశమ భాగము** అని తెలుపుట ద్వారా మన్నా యొక్క చర్చ ముగుస్తుంది.[18] "ఓమెరు" అను పదము, బైబిలులో ఈ అధ్యాయములోనే కనబడుతుంది (16:16, 18, 32, 33, 36). ఈ పరిచయం లేని పదము చిన్న కప్పు లేదా గిన్నెను సూచిస్తుంది.

## అన్వయము

### మన్నా నుండి పాఠాలు (అధ్యా. 16)

ఇశ్రాయేలీయుల యొక్క అరణ్య అనుభవంలో అత్యంత ప్రాముఖ్యమైన సంఘటనలలో ఒకటి ఈ నిర్గమ. 16 జరిగింది. ఇశ్రాయేలీయులు ఆహార లేమిలో ఉన్నారు, మరియు దేవుడు మన్నాను అనుగ్రహించాడు. ఈ కథ మనం నేర్చుకొనేందుకు అనేక పాఠాలను తెలుపుతుంది.

*దేవుని యొక్క దీవెనలను గుర్తుంచుకో* (16:1-3). ప్రజలు "గొణుగుకొనిరి" (16:2); KJV "సణుగుకొనిరి" అని చెప్తుంది, మరియు NRSVలో "ఫిర్యాదు చేసిరి" అని ఉంది. ఈ సంధర్భములో వారు ఎనిమిది సార్లు వారు సణిగారు (16:2, 7, 8, 9, 12)! ఇది దేవుని ప్రజలు ఫిర్యాదు చేసిన మొట్టమొదటి లేదా చివరిసారో కాదు; వారు నిజానికి, నిరంతరం ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. వారు నిజమైన అవసరత కలిగి ఉన్నారు, కానీ ఫిర్యాదు చేయుట అనునది వారికి తప్పు. వారు ఎందుకు ఫిర్యాదు చేసారు? వారు మరచిపోయారు, కృతజ్ఞత లేనివారు, విశ్వాసం లేనివారు. వారు

బానిసత్వములో ఉండి మరియు దేవునికి మొరపెట్టారని వారు మరచిపోయారు. (అప్పుడు ఐగుప్తు ఆకర్షణీయంగా కనిపించదు!) దేవుడు వారి కొరకు చేసిన దానిని వారు మరచిపోయారు. వారు విశ్వాసము లేని వారు కూడా: వారు ఆరిన నేలను నడిచేలా సంముద్రమును చీలిపోయేలా చేసిన ఒక దేవుడు ఒక బంజరు అరణ్యములో వారికి ఆహారము దయచేయగలడనే వాస్తవాన్ని వారు గుర్తించలేకపోయారు. వారు మోషే మరియు అహరోనులకు వ్యతిరేకముగా సణిగారు, కానీ వారి ఫిర్యాదులు దేవునికి వ్యతిరేకముగా ఉన్నాయి (16:7, 8).

మనము తక్కువ ఫిర్యాదులు చేయుట నేర్చుకొందాము. వేరే సందర్భానికి సంబంధించి, పౌలు ఇదే ప్రజల గుంపు గురించి చెప్పాడు, "మీరు సణుగకుడి, వారిలో కొందరు సణిగి సంహారకుని చేత నశించిరి" (1 కొరింథీ. 10:10). "సణుగులను, సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి" అని ఫిలిప్పీ. 2:14 చెబుతుంది. కొన్నిసార్లు, నేను ఎలా ఉన్నారని ఒకనిని అడిగినప్పుడు, "ఫిర్యాదులేమి లేవు" అని జవాబిస్తుంటారు. నేను అప్పుడప్పుడు సరదాగా "నా దగ్గర ఉన్నాయి" అని జవాబిస్తాను. అతడు కోరుకున్నట్లయితే ఫిర్యాదు చేయడానికి ఒక వ్యక్తి దగ్గర ఎప్పుడూ ఏదో ఒకటి ఉంటుంది. అయితే ప్రశ్న ఏమిటంటే, అతడు ఫిర్యాదు చేయడాన్ని ఎంచుకుంటాడా, లేక దేవుడు చేసిన వాటిని గూర్చి అతనికి ఉన్న జ్ఞాపకం, దేవుడు చేసిన దానిపై అతనికి ఉన్న కృతజ్ఞత భావం, మరియు దేవునిపై అతనికి ఉన్న విశ్వాసం ఫిర్యాదు చేయకుండా ఆపుతుందా?

*దేవుని ఏర్పాటులను నమ్మండి* (16:4-16). ఇశ్రాయేలీయుల యొక్క అవసరతలను దేవుడు తీర్చాడు. ఉదయ కాలమున మన్నా మరియు సాయంకాలమున మాంసమును (పూరేడులు) ఆయన దయచేశాడు. ఆయన ఇశ్రాయేలీయులకు సహాయం చేసాడు, నిజానికి ఈ ఫిర్యాదులు, విశ్వాసములేని, మరిచిపోయే, కృతజ్ఞతలేని ప్రజలు సహాయము పొందుకొనుటకు అర్హులు కాదు. ఆయన మన్నా దయచేయుటకు గల ఒకే కారణం "ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతీ మాటవలన నరులు బ్రతుకుదురు" (ద్వితీ. 8:3) అని ఇశ్రాయేలీయులు తెలుసుకొందురు.

దేవుడు దయతో మన అవసరాలను తీరుస్తాడని మనము తెలుసుకుందాం, మనము ఆయన ఆశీర్వాదములను పొందుకొనేందుకు అర్హులము కానప్పటికీ. మనము ఆయన అనుగ్రహములను పొందుటకు యోగ్యులమని చెప్పలేకపోయినప్పటికీ, ఆహారము, దుస్తులు మరియు ఆశ్రయం కొరకు దేవుడు మన అవసరాలను తీరుస్తాడు. మనము మరచిపోయినప్పటికీ, కృతజ్ఞత, విశ్వాసములేనప్పటికినీ ఆయన మనల్ని అనేక విధాలుగా ఆశీర్వదిస్తూ ఉంటాడు. ఎందుకు? ఇది కనికరము, దయ మరియు ప్రేమగలిగియుండుట అనునది ఆయన స్వభావము (34:6; 1 యోహా. 4:8).

ముఖ్యంగా, మన ముఖ్యమైన అవసరతను దేవుడు - మన ఆధ్యాత్మిక ఆహారం మరియు జీవితం - జీవాహారమైన యేసుక్రీస్తు ద్వారా తీరుస్తాడు అని మనము అర్థంచేసుకోవాలి. యేసు ఆయనే నిజమైన "పరలోకము నుండి వచ్చు ఆహాము," అది

నిత్యజీవమును అనుగ్రహించును అని చెప్పెను. అది అరణ్యములో మన్నా చేయలేనిది (యోహా. 6:31-35).

*దేవుని యొక్క ఆజ్ఞలకు విధేయత చూపు* (16:16-36). దేవుడు మన్నా దయచేసినప్పటికీ, ప్రజలు దేవుని కృపగల ఏర్పాటు యొక్క ప్రయోజనం పొందాలి. ప్రతీ రోజు ఆహారం కొరకు దేవుని యొక్క ఆజ్ఞను అనుసరించి వారు మన్నాను సేకరించుకోవాలి.

మన్నాను ఎలా సేకరించుకోవాలి అనేదానికి సంబంధించి దేవుడు ప్రత్యేకమైన ఆదేశాలు ఇచ్చాడు. ఇశ్రాయేలీయులు ప్రతీ రోజు కొంత మొత్తాన్ని సమకూర్చుకోవాలి, ఆరవ రోజు రెండంతలు ఎక్కువ, మరియు ఏడవ రోజు ఏమీ లేదు. విశ్రాంతిదినము విశ్రాంతిని తీసుకొను రోజు. ఈ సూచన వారి శ్రద్ధ, వారి విశ్వాసం, మరియు వారి విశ్వసనీయతను పరీక్షిస్తుంది. వారు ఈ రోజువారీ పనిని చేస్తారా? ఏడవ రోజున వారికి శక్తినిచ్చునట్లు ఆరవ రోజున వారికి తగినంత దయచేస్తాడు అని దేవుని నమ్ముతారా? వారు ఖచ్చితంగా దేవునికి లోబడతారా? కొందరు కాదు. దేవుని యొక్క నిర్దేశాలను పాటించని వారు ఆశీర్వదించబడలేదు.

మంనం కూడా దేవుని బహుమానం పొందుకొనుటకు చర్యలు తీసుకోవడం నేర్చుకుందాం. ఉదాహరణకు, మన ఆహారాన్ని దేవుడు మనకు ఇస్తాడు, అది మన జీవనానికి సంపాదించడానికి పని చేసే బాధ్యతను తగ్గించదు. జీవాహారమైన, యేసు, పాలస్తీనా కొండల మీద నడచినప్పుడు, ఆయన ద్వారా ఆశీర్వదించబడాలనుకున్నవారు, జీవాహారములో పాలుపొందాలనుకున్నవారు, ఆయన ఎక్కడికి వెళ్లాడో అక్కడికి వెళ్లవలసి వచ్చింది. వారు ఆయనను నమ్మి మరియు ఆయనను వెంబడించాలి. నేడు, ఒకవేల మన జీవితాల్లో జీవాహారాన్ని పొందుకోవాలనుకుంటే, మనం కూడా ఏదో ఒకటి చెయ్యాలి. ప్రజలు అపొ. 2లో చేసినట్లు, "క్రీస్తుని మన రక్షకునిగా స్వీకరించవలెను": ఆయనయందు విశ్వాసముంచి, మన పాపములను ఒప్పుకొని, మరియు పాప క్షమాపణ నిమిత్తము క్రీస్తులో బాప్తిస్మము తీసుకొనుట.

మనము దేవుని ఏర్పాటు ద్వారా ఆశీర్వదించబడాలి అనుకుంటే, మనము దేవుని యొక్క నిర్దేశాలను అనుసరించాలి. పాతనిబంధన కాలంలో, దేవుని యొక్క ధర్మశాస్త్రమును ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించుట అంగీకారము కాదు. నేడు మనమాయనకు విధేయత చూపించాలని దేవుడు కోరుతున్నాడు అని మనము అర్థం చేసుకోవాలి (మత్తయి 7:21; హెబ్రీ. 5:8, 9). దేవునికి విధేయత చూపుటలో విఫలమావ్వడం అనునది మనల్ని మనం తిరస్కరించుకొని ఆయన ఆశీర్వాదములను నిరాకరించి మరియు ఆయన శిక్షను ఆహ్వానించినట్లే.

పూర్వకాలంలో వ్రాయబడినది మనకు బోధించుటకు వ్రాయబడినది (రోమా. 15:4). మన్నా యొక్క కథనము నుండి మనము నేర్చుకుందాం. (1) మనము ఫిర్యాదు మరియు కృతజ్ఞతలేమి మరియు విశ్వాసలేమిని చూపించకూడదు. (2) మనము దానికి అర్హులము కానప్పటికీ, దేవుడు మనకు దయచేసి మరియు మన అవసరతలను తీరుస్తాడు - ప్రత్యేకంగా యేసుక్రీస్తు ద్వారా రక్షణ అను మన

అవసరత. (3) రక్షణను గూర్చిన దేవుని ఒక్క ఏర్పాటు యొక్క ప్రయోజనము పొందునిమిత్తము మనము ఏదో ఒకటి చెయ్యాలి. (4) ప్రశ్నించకుండా మరయు పూర్తిగా దేవుని ఆజ్ఞలను పాటించుట చాలా ప్రాముఖ్యం.

## ఇశ్రాయేలు యొక్క "ఆకాశము నుండి ఆహారము" –

## మరియు మన ఆహారము (16:4, 15; యోహా. 6)

దేవుడు మన్నాను "ఆకాశము నుండి కురిపించిన ఆహారము" అని పిలిచాడు (16:4). ప్రజలు తినుటకు దేవుడు దీనిని ఇచ్చాడు. క్రొత్త నిబంధన కాలంలో, యూదులు మన్నాను దేవుడు "పరలోకము నుండి అనుగ్రహించిన ఆహారముగా" భావించెడివారు (యోహా. 6:31). యేసు "పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారము" ఆయనే అని చెప్పెను (యోహా. 6:32). మన జీవాహారము (యోహా. 6:35) మన్నాలాటిది, దానిలో (1) మన్నా దేవుని నుండి ఇవ్వబడినట్లుగానే, ఆయన దేవుని నుండి వచ్చెను. (2) మన్నా ఇశ్రాయేలీయుల అవసరాలు తీర్చినట్లుగానే, ఆయన మానవాళి యొక్క అవసరాలను తీరుస్తాడు. అయితే, మన్నా కంటే యేసు భిన్నమైన వాడు, ఎందుకంటే ఆయన యొద్దకు వచ్చువారు మరలా ఆకలిగొనరు (యోహా. 6:35). మన్నా తిన్నవారు మరణించారు, కానీ "ఆకాశము నుండి క్రిందకు దిగివచ్చిన ఆహారము"లో పాలుపొందినవారు శాశ్వత కాలము జీవించెదరు (యోహా. 6:47-51).

## "మన అనుదిన ఆహారము" (16:16-21; మత్తయి 6:11)

దేవుని యొక్క ఏర్పాటు అయిన మన్నా యేసు "మా *అనుదిన* ఆహారము మాకు దయచేయుము" (మత్తయి 6:11; వక్కాణం జోడించబడినది) అని మనము ప్రార్థించాలని చెప్పెను. ప్రజలు ప్రతీ దినము ఆహారమును గూర్చి దేవునిపై ఆధారపడవలసి వచ్చింది; భవిష్యత్తు కొరకు మన్నాను ఉంచుకొనుట అను ప్రయత్నము పనిచేయలేదు. కాబట్టి, దేవుడు మనకొరకు దయచేస్తాడు అని నమ్మి ప్రతీ దినము మనము పనిచేయాలి. రేపటి దినమును చూసుకొనుటనుగూర్చి మనము దేవునిపై ఆధారపడాలి (మత్తయి 6:34).

## పని చేయవలసిన అవసరత (16:16)

ఇశ్రాయేలీయులు రోజు మన్నాను సేకరించాలి అను యెహోవా యొక్క కాంక్షితం తన ప్రజలు పనిచేయాలని ఆశిస్తున్నాడు, క్రమం తప్పకుండా లేదా వృత్తిపరంగా, జీవించడానికి అనుటకు ఉదాహరణ (ఎఫేసీ. 4:28). దేవుడు మనకు ప్రతీ మంచి బహుమతిని ఇస్తాడు (యాకోబు 1:17), మన అనుదిన ఆహారముతో సహా, కానీ మనము ఇంకా దానికోసం పనిచెయ్యాలి.

## సూచనలు

[1]W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982), 155. [2]Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 324. [3]Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 345. [4]Gispen, 159. ఈ సందర్భమును సంఖ్యా. 16 మరియు 17 అధ్యాయములలో మోషే అధికారమును ఎదిరించిన సందర్భముతో పోల్చి చూడండి. [5]మరొక సందర్భం, ఒక సంవత్సరము తరువాత, దేవుడు పూరేళ్లను సమకూర్చిన విషయం సంఖ్యా. 11:4-6, 18-23, 31-35లో ఇవ్వబడింది. [6]Fields, 346-47. [7]"మన్నా" అనే మాట యొక్క ఆవిర్భవమునకు తగినంత పండితుల ఆలోచన ఇవ్వబడింది, John J. Davis, *Moses and the Gods of Egypt: Studies in Exodus*, 2d ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1986), 189-90, and Brent A. Strawn, "Manna," in *Dictionary of the Old Testament*: *Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 560 ను మచ్చుకగా చూడండి. [8]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 131. [9]ఈ పదార్థములు F. S. Bodenheimer, "The Manna of Sinai," *The Biblical Archaeologist* 10 (February 1947): 2-6, and Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 117-18 లలో వివరించబడ్డాయి. [10]"సహజ"సిద్ధ వివరణకు వ్యతిరేకమైన వాదనలు Gispen, 156-57, and Davis, 191-93 లో ఇవ్వబడ్డాయి.

[11]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 225. [12]Gispen, 161. [13]Ibid. ఇదే వాక్యభాగమును పౌలు 2 కొరింథీ. 8:14, 15లో ఉపయోగించాడు. [14]మన్నాను కాల్చుట ద్వారా లేదా ఉడికించుట ద్వారా నిలువచేశారు అని కొంతమంది వ్యాఖ్యాతలు సూచించారు (16:23). ఏడవ దినమునకు సిద్ధపడు క్రమములో ఆరవ దినమందే దీనిని చేయవలసినదిగా ఇశ్రాయేలీయులు చెప్పబడి ఉండగా, మన్నాను వండడం అనేది దానిని నిలువ ఉంచే క్రమములో ప్రాముఖ్యమైనది కాదు. ఒకవేళ అది ముఖ్యమే అయితే, ఇశ్రాయేలీయులు వారములో ఏ దినమందైనా కూడా దానిని నిలువచేసేవారే. మన్నాను నిలువ ఉంచడం అనేది దేవుడే స్వయానా అద్భుతరీతిలో చేసిన ఒక కార్యంగా చూడాలి. [15]Durham, 225. [16]నిర్గమ. 20:10లో ఉన్న ఆజ్ఞ మన్నా విషయములో ఉండవలసినవాటిని గూర్చి అధికమైన వివరణ ఇస్తుంది ఎందుకంటే, "విశ్రాంతి దినమున మీరు మన్నాను సేకరించుకోకూడదు" అని మాత్రమే అది చెప్పడం లేదు కాని, "మీరు ఏ పనియు చేయకూడదు" అని వాక్యము తెలుపుతుంది. [17]ఈ పేరాలోని విషయాలు మోషే ఈ భాగాన్ని రాయలేదేమో అనే సంగతిని సూచిస్తున్నాయి అని Enns అనే రచయిత అభిప్రాయపడ్డాడు. (Enns, 327-28.) [18]ఒక ఎఫా అంటే సుమారు "ఒకటిన్నర గంప." (Durham, 227.)